# ఇదీ ఓ కళో!

—తెన్నేటి సుధ

మధ్యాహ్నం ఏమీ తినలేదేమో చాలా ఆకలిగా వుంది శేఖర్‌కి. 'రమ్య టిఫిన్ చేసిందో లేదో'–స్కూటరు స్టాండు వేసి గుమ్మంలోకి అడుగు పెడ్తుంటే రమ్య గొంతు వినబడుతోంది. ఎవరో స్నేహితురాలితో మాట్లాడ్తున్నట్లుంది. ముందు గదిలోనే ఆగిపోయాడు శేఖర్.

"మీవారొచ్చే వేళ అయినట్లుంది మరి నేవెళ్ళొస్తా..."

"మావారొస్తే మాత్రం ఉండకూడదా?...పరిచయం చేస్తాను కదా!..." రమ్య గొంతు.

వచ్చిన వాళ్ళెవరా అని కుతూహలం ఎక్కువైంది శేఖర్‌కి. రమ్య స్నేహితురాలా?...ఏమో. ..

"ఇంకోసారెప్పుడైనా వస్తాను. మీ అతిథి మర్యాదకు చాలా థ్యాంక్స్. మీలాంటి మంచి భార్య దొరికినందుకు మీ భర్త చాలా అదృష్టవంతుడు. ఆ అదృష్టవంతుణ్ణి చూడాలనే కోరిక నాకూ వుంది. కానీ నాకు అర్జంటు పని వుంది. మేముండేది ఈ పక్క వీధిలోనే కదా, మళ్ళీ వస్తాను లేదా మీ భార్యా భర్తలిరువురూ కలిసి వచ్చి మా ఆతిథ్యం స్వీకరించండి. మీరిచ్చిన మంచి కాఫీతాగాను, నేను చేసిన కాఫీ ఎట్లా వుంటుందో కూడా రుచి చూద్దురుగాని. అన్నట్టు జీడిపప్పు వేసి ఉప్మా చెయ్యడంలో నేను ఎక్స్‌పర్ట్. మావారు నన్ను చాలా మెచ్చుకుంటారు సుమా!..."

రమ్య ఉత్సాహంగా అంటోంది "అట్లాగా అయితే తప్పకుండా వస్తాం. ఎందుకంటే మావారు నేను ఉప్మా చేస్తే తెగ విసుక్కుంటారు. పిచ్చి ఉప్మా అంటారు...మీరెట్లా చేస్తారో చూసి ఛాలెంజ్‌గా చేసి పెడ్తాను."

"ఓ.ఎస్. నిన్ను చూస్తే చనిపోయిన మా చెల్లలే గుర్తొస్తోంది. మీకు అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని చెల్లెలిగా స్వీకరిస్తాను."

"అంతకంటేనా, నాకు తోబుట్టువులెవరూ లేరు. ఈ ఊళ్ళో తెలిసిన వాళ్ళు లేరు. నాకు చాలా ఆనందంగా వుంది. ఈ వేళ మీ పరిచయ భాగ్యం కలగడం..." రమ్య ఎంత ఆనందంలో మునిగి తేలుతున్నదో పక్క గదిలో వున్న శేఖర్‌కి తెలుస్తూనే వుంది. పక్కనున్న కిటికీలోంచి ఆమెను చూశాడు శేఖర్. ఆమె ఓరకంట శేఖర్‌ని గమనించినట్టు రమ్యకు తెలియదు, శేఖర్‌కీ తెలియదు.

"రమ్యా! మరి నే వెళ్ళొస్తా!"

"అట్లాగే వసంతగారూ!..." అంటూ రమ్య లేచి ఆమెకు బొట్టుపెట్టి ఇంట్లో వున్న రెండు అరటి పండ్లు ఆమె చేతుల్లో పెడుతున్నప్పుడు శేఖర్ లోపలికి అడుగు వేశాడు.

రమ్య అంది "అదిగో వసంతగారూ! మావారు వచ్చేశారు. ఏమండీ! కూరగాయల మార్కెట్లో పరిచయమైనారు వసంతగారు మన రెండు వీథుల అవతల వుంటారు."



"నమస్తే!..." ఆమె చేతులు జోడించింది.

"నమస్తే!..." శేఖర్ కూడా నమస్కరించాడు.

చూడంగానే గౌరవం కలిగించేట్లున్న కట్టు, బొట్టు ఆకుపచ్చ చీరలో, పొడుగైన బారెడు జడలో వనకన్యలా వుందామె. శేఖర్ పక్కకి తప్పుకోగానే ఆమె వెళ్ళిపోయింది.

"ఏంటోయ్ కొత్త కొత్త వాళ్ళ స్నేహం భలేగా సంపాదించేస్తున్నావ్..." అన్నాడు శేఖర్ రమ్యతో.

"ఆ చాలా మంచావిడండీ. నేను చెల్లెల్లా అనిపిస్తానుట..."

"ఆ...ఆ...అవన్నీ విన్నానుకానీ, ఆవిడ కోసం టిఫిన్ చేసి వుంటావు...ఏం చేశావేంటీ?... ఆకలి దంచేస్తోంది..."

"పకోడి చేశాను. కాళ్ళు చేతులు కడుక్కురండి పెడ్తాను. ఏవండీ, వసంత చిత్రమైన మనిషండి."

" అంటే?..." కాళ్ళు చేతులు కడుక్కుని టేబుల్ ముందు కూర్చుంటూ అన్నాడు శేఖర్.

"ఏమో! అట్లా అనిపించింది" పకోడీల ప్లేటు బల్లమీద పెడ్తూ మంచినీళ్ళు కూడా ఇస్తూ అంది రమ్య.

"మనిషి చాలా కళగా వుంది. ఏదో తెలియని అందం ఉంది. ఒక మెరుపులా మెరిసింది" అప్రయత్నంగా అన్నాడు శేఖర్ పకోడి చేతిలోకి తీసుకుంటూ.

"ఏమండోయ్ కవిత్వమే చెప్పేస్తున్నారే. అయితే నేను జాగ్రత్త పడాల్సిందేనా..." అంది రమ్య మొహం చిన్నబుచ్చుకుని.

"అబ్బా!...అంత అసూయ పనికిరాదోయ్-అందాన్ని మెచ్చుకునే సదుద్దేశంతో అన్నానంతే..." అన్నాడు శేఖర్. "పకోడి బాగుంది..." మాట మార్చేశాడు.

"ఆ చేసింది ఎవరనీ, నా వంటలకు వంకా?..." లేని కాలరు ఎగరవేసింది రమ్య.

"కొంచెం మెచ్చుకుంటే చాలు కొమ్ములొచ్చేస్తై..."

"మెచ్చుకుంటే ఆ లెవెలు నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేస్తాను. బాగా లేదు అన్నారనుకోండి, ఎంత చేసినా ఇంతేకదా అని మానయ్యానన్నా మానేస్తాను, లేదా నిర్లక్ష్యంగా చేసిపారేస్తాను..."



డైరెక్టరు మోసం

దర్శకుడు సుభాష్ ఘై సోదరుడు అశోక్ ఘై తన దర్శకత్వం లో ఒక సినిమాను తీస్తున్నాడు. ఈసినిమా కోసం పూజా బాత్రా, ప్రగ్యా జాగిల్ అర్బాజ్‌ఖాన్, చంద్రచూడ్‌సింగ్ లను బుక్‌చేసుకున్నాడు. వాళ్లని ఆయన పెట్టిన కష్టాలు కష్టాలు కావుట. కనీసం వారికి స్పాట్ బోయ్‌ను కూడా ఇచ్చేవాడు కాదుట. డైలాగులను మొహాన కొట్టి చివరకు ప్రాక్టీసు కూడా చేయించేవాడు కాదుట. అసలు వున్న స్క్రిప్టును ఇష్టం వచ్చినట్లు మార్చేశాడుట. దాంతో ఈ సినిమాను. ఎందుకు ఒప్పుకున్నాం అని నలుగురూ వాపోతున్నారట.

"వద్దు బాబోయ్...! పొరబాటయిపోయింది సరదా కన్నాను" అన్నాడు శేఖర్.

* * *

ఈ సంఘటన జరిగిన పదిహేను రోజులకు శేఖర్ తన ఇంట్లోనే పేపర్ తిరగేస్తూ మధ్య మధ్య టి.వి. వైపు దృష్టి సారిస్తున్నాడు. టి.వి.లో ఏవో సినిమా పాటలు వస్తున్నాయి.

కాలింగ్ బెల్ మోగింది. బయటకు వచ్చాడు శేఖర్. ప్రభాకర్ వచ్చాడు. ఆనందంతో శేఖర్ ముఖం వికసించింది.

"రారా...చాలా రోజులకి జ్ఞాపకం వచ్చాం..." ప్రభాకర్‌తో చెయ్యి కలిపి లోపలికి తీసుకు వచ్చాడు శేఖర్.


"ఆ ఎక్కడ?...మనకి ఓ ఇల్లూ...ఓ ఊరు అని లెక్కలేదుగా...ఎక్కడ ఉంటే అక్కడే. నిన్ననే వచ్చా ఊర్నించి..." అన్నాడు ప్రభాకర్.

"రమ్యా...! మంచినీళ్ళు పట్టుకురా...ప్రభాకర్ వచ్చాడు..." అని లోపలికి కేకేశాడు.

రమ్య మంచినీళ్ళిచ్చి ప్రభాకర్‌కి నమస్కారం చేసింది.

"మా ఆవిడ రమ్య..." అని పరిచయం చేసి "కాఫీ తీసుకురా రమ్యా" అన్నాడు శేఖర్.

"ఆ అట్లాగే" అని మంచినీళ్ళు తాగిన గ్లాసు లోపలికి తీసుకు వెళ్ళింది రమ్య.




"ఏమిటి విశేషాలూ..." కళ్ళెగరేస్తూ అడిగాడు ప్రభాకర్.

"నాకేముంటాయ్. నువ్వు చెబితే వింటాను. ఎందుకంటే నాటక కళలో ఆరితేరిన వాడివి. రోజూ ఒక ఊరిలో మునిగి ఇంకో ఊళ్ళో తేలేటి వాడివి..."

"నేను చెప్పకముందే నువ్వే ఏదైనా చెప్పగలవేమో ఆలోచించు..."

"ఏమిట్రా చిత్రంగా మాట్లాడుతున్నావు? నేనేం చెబుతాను?..."

"ఏమీ లేదా?...విశేషాలేంలేవా?..." రెట్టించాడు ప్రభాకర్.

తెల్లబోయాడు శేఖర్. "నువ్వు మాట్లాడేది నాకు అర్థం కావడం లేదు."

"ఆ...ఏం లేదు. నిన్ను ఉడికించడానికి అన్నాను అంతే..."

ఈ లోపల రమ్య కాఫీ తీసుకు వచ్చింది. రమ్య కాఫీయిస్తూ అంది ప్రభాకర్‌తో. "మిమ్మల్ని ఇంతకు ముందెప్పుడో చూశాననిపిస్తున్నది"

"కరెక్ట్. మీరు నన్ను చూశారు. నేనూ మిమ్మల్ని చూశాను..." కాఫీ సిప్‌చేస్తూ అన్నాడు ప్రభాకర్.

"అదే మరి, ఎక్కడన్నది గుర్తుకు రావడం లేదు..." అంది రమ్య ఆలోచనలోపడి.

"మీరిద్దరూ బాగానే వున్నారు. ప్రభాకర్‌ది మీ ఊరు కూడా కాదే..."

రమ్య అంది "అంత పాత పరిచయం కాదండీ...ఈ మధ్యే ఎప్పుడో ఎక్కడో ఆ ఏమండీ ప్రభాకర్‌గారూ!...మీకు వసంత అనే చెల్లి కానీ, అక్కగానీ వుందా?" అంది హఠాత్తుగా.

కొంచెం ఉలిక్కిపడ్డాడు ప్రభాకర్. "ఆ వసంతా?...లేదే..." అన్నాడు.

"వసంత అంటే ఎవరు?..." అన్నాడు శేఖర్.

"అదేనండి, మొన్న మనింటికి రాలేదూ-కూరల కోసం మార్కెట్‌కి వెడ్తే అక్కడ పరిచయమైంది. ఇంటికి తీసుకు వచ్చాను చూడండి, గుర్తుకు వచ్చిందా?...ఆమెకు ఈయనకు పోలికలున్నాయ్యేమో!..."

"ఏమిటో నీదంతా చిత్రం...సర్లేకానీ ప్రభాకర్ నా చిరకాల మిత్రుడు. వట్టి కాఫీతో సరిపెట్టావేంటి? ఇప్పుడు లైట్

టిఫిన్, ఆ తర్వాత భోజనం కూడా ఇక్కడే చేస్తాడు... ఆ ప్రయత్నం చూడవోయ్..." అన్నాడు శేఖర్.

"ఆగమ్మా! భోజనాలు వద్దుగానీ ఒక్క ఐదు నిమిషాలు కూర్చో..." అన్నాడు ప్రభాకర్.

రమ్య కూర్చుంది.

"శేఖర్ రెండు మూడు నెలలకిందట నీతో ఛాలెంజ్ చేశాను గుర్తుందా?..." అన్నాడు ప్రభాకర్.

"ఛాలెంజా?...ఏమని?" గుర్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తూ అన్నాడు శేఖర్.

"మీ ఇంటికి ఆడవేషంలో వస్తే గుర్తుపట్టలేవని...." ప్రభాకరే గుర్తు చేశాడు.

"ఆ...అయితే..."

"నేను ఆడవేషంలో వచ్చాను, మీ ఆవిడతో మాట్లాడాను. నీతో మాట్లాడాను-నువ్వు గుర్తుపట్టలేదు. తరువాతైనా నీకు తట్టుందేమోనని 15 రోజులు టైమ్ ఇచ్చాను. కనీసం మీ ఆవిడ కొంచెం గుర్తు పట్టింది. అప్పుడు నీకు గుర్తురాలేదు. కాబట్టి మన ఛాలెంజ్‌లో నేనే గెలిచాను..." గుక్క తిప్పకుండా ప్రభాకర్ చెప్పిన మాటలకు అవాక్కై వింటూండిపోయాడు శేఖర్.

రమ్య కూడా తెల్లబోయి కూర్చుంది.

"అంటే ఆ రోజు వసంథగా వచ్చింది నువ్వా?..." అన్నాడు తేరుకున్న శేఖర్.


"ఈ రోజు మిమ్మల్ని చూడగానే ఏదో అనుమానం వచ్చింది. ఆ రోజు వసంతగా కబుర్లు చెప్పింది మీరన్నమాట..." అంది రమ్య.

రమ్య, శేఖర్ ఇద్దరూ కూడా ఆ రోజున వచ్చిన 'వసంత' రూపం గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ఆ ఇద్దరి మొహాలు చూసి నవ్వాడు ప్రభాకర్.

"ఏమ్మా! చెల్లాయ్! జీడిపప్పు ఉప్మా చెయ్యమంటావేమిటి?..." అన్నాడు వాళ్ళని ఆశ్చర్యంలోంచి బయటికి తెచ్చే ప్రయత్నం చేస్తూ.

శేఖర్ అన్నాడు "కంగ్రాచ్యులేషన్స్ ప్రభాకర్! నీ వేషం, నీ నటనా-రెండూ అద్భుతం. మళ్ళీ నువ్వు చెబితేగానీ నేను తెలుసుకోలేక పోయాను."

"అంతే కాదు ప్రభాకర్‌గారూ! మీరు వెళ్ళాక మిమ్మల్ని తెగ పొగిడారు కూడా. ఏమోయ్ మనిషి చాలా కళగా ఉంది. అందంగా వుంది. ఓ మెరుపులా మెరిసింది. అంటూ కవిత్వం చెప్పారు.




నేను మొహం మాడ్చుకున్నానని ఆపారుగాని 'స్తోత్రమ్' చేశారు..." అంటూ నవ్వి "అసలు మీ ఛాలెంజ్ ఏమిటి? ఈ నాటకం ఏమిటి?..." అడిగింది రమ్య.

'ఆ ఏం లేదమ్మా! ఓ రోజు నేనూ, మీ ఆయనా ఆడవేషాలు వేసే మగవాళ్ళ గురించి మాట్లాడుకుంటున్నాం. సినిమాలు, నాటకాలు అట్లా సాగిపోతుండగా, శేఖర్ అన్నాడు "ఆ ఏం ఆడవేషాలు అసహ్యంగా. అక్కడ చుట్టూ ఉండేవాళ్ళకి, హీరోయిన్స్‌కి తెలియదుగానీ చూస్తున్న ప్రేక్షకులకి తెలుస్తూనే వుంటుంది..." అని. నేను ఖండించాను. అట్లా గుర్తుపట్టని విధంగా ఆడవేషం వెయ్యొచ్చని. ఇద్దరం కొంతసేపు వాదించుకున్నాక నేను అన్నాను "సరే! నేనే ఆడవేషం వేసి నువ్వు గుర్తుపట్టని విధంగా మీ ఇంటికి వచ్చి వెళ్తాను... అని. నేను గెలిస్తే ఓ సినిమా, మంచి పార్టీ ఇవ్వాలి అన్నాను. ఇది జరిగాక ఇంత కాలం ఆగాను. ఆ తరువాత కొంచెం ట్రయల్స్ వేసి నువ్వు సరిగ్గా ఎన్ని గంటలకు వస్తావో అబ్జర్వ్ చేశాను. నువ్వు రావడానికి అరగంట ముందు మీ ఆవిడ మార్కెట్‌కి వెళ్ళడం చూసి జాగ్రత్తగా మాటలు కలిపి ఇంటికి వచ్చాను. మా ఇల్లు పక్క వీథిలో అని చెప్పాను. కాఫీ తాగి నీ కోసం ఎదురు చూస్తున్నాను. ఆరే వచ్చావు. నీకో నమస్కారం పడేసి ఒయ్యారంగా నడచి వెళ్ళాను. నీ ముందునుంచే. ఆ రోజు కాదు గదా ఈ రోజు నేను చెప్పేవరకు తెలుసుకోలేక పోయావు..." అంటూ ముగించాడు ప్రభాకర్ ఆ సంఘటనకు ముందు జరిగిన వృత్తాంతం వివరంగా చెప్తూ.

"చాలా గ్రేట్ అన్నయ్యగారూ! నాకేమాత్రం అనుమానం రాలేదు. మావారు ఈ రోజు సినిమా, పార్టీ రెండూ ఇవ్వవల్సిందే..." అంది రమ్య ఇంకా ఆ థ్రిల్లింగ్ ఘటనను పదే పదే తలపోస్తూ...

"అవున్రా చాలా గ్రేట్...!" ప్రశంసించకుండా ఉండలేక పోయాడు శేఖర్. మళ్ళీ అన్నాడు "మీ ఆవిడ ఊళ్ళో వుందా?" ఉంటే అందరం కలసి ఎంజాయ్ చేద్దాం...!"

"ఆ ఉంది...మా కళ్యాణికి ఫోన్‌చేసి చెప్తాను. మా ఇంటిమీదుగా మనం వెళ్ళొచ్చు పిక్చర్‌కి" అన్నాడు ప్రభాకర్. ఛాలెంజ్ గెల్చిన ఆనందంతో ఉత్సాహంగా ఉన్న ప్రభాకర్ ఫోన్ చేతిలోకి తీసుకున్నాడు.

రమ్య, శేఖర్‌లు ప్రభాకర్ ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేక పోతున్నారు.

మరో ఐదు నిమిషాల్లో 'భామనే-సత్యభామనే' సినిమాకి బయల్దేరారు నలుగురూ మధ్యలో కళ్యాణిని కలుపుకుని. ●

## సంపాదించుకున్నా రాళ్ళేస్తారాయె!

'దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి కదా! రోజులు బాగున్నప్పుడే నాలుగు రాళ్ళు సంపాదించుకోవాలి కదండీ! మరి నా డ్యూటీ నేను చేస్తుంటే ఈ విమర్శకులు నన్ను ఆడిపోసుకుంటున్నారెందుకో అర్థంకావడంలేదు' అంటున్నారు సంగీత దర్శకుడు దేవా. లోగడ కొన్ని తెలుగు సినిమాలకు సంగీత దర్శకత్వం వహించినా ఇటీవల మెగా హిట్టయిన 'మాస్టర్' ఆయనకు తెలుగులో బోలెడు అవకాశాలు తెచ్చిపెట్టింది. దాన్ని ఆయన వినియోగించుకుంటున్నారు. అయితే అవకాశమొచ్చిన ప్రతి చిత్రాన్నీ ఆయన ఒప్పేసుకుంటున్నారని కొందరు విమర్శలు చేసినందుకు నొచ్చుకున్న దేవా పై విధంగా అన్నారు. బాషా చిత్రానికి బంపర్ మ్యూజిక్ ఇచ్చిన దేవా దక్షిణాది భాషలన్నింటిలోనూ చేశారు.

